# గీతలు

కులశేఖర్రావు అని అభిమానంగా తల్లిదండ్రులు నామకరణం చేసినా వ్యాకుల శేఖర్రావు అయాడు కులశేఖర్రావు. కారణం - ఈనాడు యువతను పట్టి పీడిస్తున్న వ్యాధి. సర్వం నిరుద్యోగపర్వం! భవిష్యత్ అంధకార బంధురం!

కులశేఖర్రావు ఎన్నో పోటీ పరీక్షలు రాశాడు. అయినా ఏదీ కలిసి రాలేదు. కులశేఖరాళ్వారు రాసిన 'ముకుందమాల' ను నిత్యమూ పారాయణం చేస్తూనే వున్నాడు - తన కాపేరు తల్లిదండ్రులు పెట్టినందుకు!

"విచారించకురా అబ్బాయ్! వెయ్యికి 999 మందికి ఉద్యోగాల్లేవు. అందులో నువ్వొకడివి. వెయ్యికి 999 మందికి ఉద్యోగాలొచ్చేశాయనుకో, ఆ వెయ్యిమందిలోనూ ఉద్యోగం రాని దురదృష్టవంతుడివి నువ్వొకడివే అని బాధ పడవచ్చు." అని ధైర్యం అనే బలవర్ధక ఔషధాన్నిచ్చారు నాన్నగారు.

"నాయనా ! ఆ వెంకటేశ్వరస్వామిని ఓ మాటు దర్శనం చేసుకుని రారా! పరిస్థితులన్నీ చక్కబడతాయి' అంది అమ్మ.

అమ్మ! - ఎంత తియ్యని మాట!

'మాతృదేవోభవ' అని ముందు అమ్మనే అన్నారు. ఏ మగవాని పేరు ముందైనా 'శ్రీ' అని రాస్తారు. శ్రీ అమ్మే కదా! సృష్టికి మూలమైన 'పార్వతీ పరమేశ్వరులు' లక్ష్మీనారాయణులు'- ఈ పేర్లలో ముందున్నది అమ్మే! సర్వ సంగ పరిత్యాగి అయిన సన్యాసి సైతం ముందు అమ్మకి దండం పెట్టాలి. ఇదీ శాస్త్రం.

అమ్మను మించిన గొప్ప శిల్పి లేక కళాకారిణి ఈ విశాల విశ్వంలో లేదు. ఒక కళాకారుడు తన వద్దనున్న ఉలీ, సుత్తీ శాణంతోనూ ఒక శిలను అందంగా చెక్కి, మలచి,

జీవకళలు ఉట్టిపడే అందమైన ఆకృతిని ఏవిధంగా సృష్టిస్తాడో, అలాగే అమ్మ తన గర్భంలోని పరమాణువంత బీజాన్ని తొమ్మిది నెలలపాటు మలచి, శిల్పివలె కళ్లూ, ముక్కూ, చెవులూ, శిరస్సూ, కాళ్లు, చేతులతోను ఒక బిడ్డ ఆకృతికి రూపకల్పన చేస్తుంది!

"శివశ్శక్త్యాయుక్తో భవతి' శివునకు శక్తియుక్తులను ఇచ్చే తల్లీ! అన్నారు ఆదిశంకరులు తన 'సౌందర్యలహరి'లో.

"తల్లీ! నిన్ను దలంచి పుస్తము చేతన్ బూనితిన్" అంటాం. తులసీమాత యొక్క ఒక దళంతో, ఈ జగద్భారాన్ని మోస్తున్న ఆ కృష్ణభగవానుణ్ణే త్రాసులో తేల్చేసింది రుక్మిణి. అమ్మమాట ప్రకారం తిరుపతి వెళదామని డబ్బులడిగితే నాన్నని. "వాడొక్కడే ఎందుకు? మనం కూడా ఆ స్వామిని దర్శించుకొద్దాం" అన్నారు నాన్నగారు.

ముగ్గురికీ కలిపి డబ్బులిచ్చారు నాన్నగారు. వారంరోజులు ముందుగా ముగ్గురికీ టిక్కెట్లు రిజర్వు చేయించాడు కులశేఖర్రావు - విశాఖ నుండి బయలుదేరే 7488 తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో.

తామెక్కిన కంపార్టుమెంటులోనే సుమారు యాభై అరవై మంది పెళ్లివారు-పెద్దాచిన్నా, ముసలీ ముతకా, ఆడామగా, పిల్లాపిచికా - తిరుమలగిరిపై వివాహానికి వెళుతున్నారు.

"ఒరే పెద్దాడా! సామానులన్నీ ఎక్కించావా?"

"ఆ ఎక్కించాం."

"ఒరే చంటీ! నాచేతి కఱ్ఱ ఎక్కడెట్టావురా?"

"నీ చేతిలోనే ఉంది తాతా."

"అన్నీ బావున్నాయ్ కానీ, మనవాళ్లందరూ జాగ్రత్తగా ఎక్కేరో లేదో లెఖ్ఖపెట్టేరా?"

"ఆ ఆ లెఖ్ఖపెట్టేం."

"అసలు వాళ్లిద్దరూ ఎక్కేరా లేరా?"

"ఎవరా అసలువాళ్లు?"

"ఇంకెవరూ? పెళ్లికూతురూ, పెళ్లికొడుకూను."

"ఆ ఎక్కేరు"

"ఒసేయ్ సుబ్బులూ! నీ కూతురు ముక్కుచీమిడి తుడవ్వే. మోహానికంతటికి

ఆడపెళ్లివారు.

"అయ్యా! మా బ్రీఫ్‌కేసు మాకిచ్చేయండి. మావాడు కట్టుకుందికి బట్టల్లేవు" అన్నాడు కులశేఖర్రావు తండ్రి.

"ఇదిగోనండీ మీ బ్రీఫ్‌కేసు. మీకు చాలా చాలా కృతజ్ఞుణ్ణండీ! మీ రుణం ఎలా తీర్చుకోవాలో బోధపడ్డంలేదు" అన్నాడు పెళ్లికూతురి తండ్రి, కులశేఖర్రావు తండ్రి చేతులు పట్టుకుంటూ.

"రుణం తీర్చుకోవచ్చు నాన్నగారూ! వాళ్లబ్బాయి కాళ్లు కడగండి" అంది పెళ్లికూతురు. ఆమె ఒక రాణీరుద్రమ! ఒక ఝాన్సీ రాణీ! - "ఆయన బ్రీఫ్‌కేసుతో పాటు, మన బ్రీఫ్‌కేసు కూడా ఇచ్చేయండి!"

పెళ్లికూతురు తండ్రి ఆశ్చర్యపోయాడు.

"ఇదేనా నీ నిర్ణయం తల్లీ?"

"ఔను నాన్నగారూ! ఇదే, నా నిర్ణయం" అంది పెళ్లికూతురు.

పాత మగపెళ్లివారు కిక్కురుమనకుండా బిచాణా ఎత్తేశారు.

కులశేఖర్రావు, అతని తల్లిదండ్రులు ఆశ్చర్యపోయేరు. కలయా? వేంకట మాయయా? తాము వచ్చిందొకందుకు. జరుగుతున్నదింకొకటి.

"అయ్యా క్షమించాలి. మా అబ్బాయికి ఉద్యోగం లేదు. నా పెన్షన్‌తోనే కాలం గడుపుతున్నాం" అన్నాడు కులశేఖర్రావు తండ్రి.

"ప్రభూ! నీ నిర్ణయం శిరోధార్యం" అంటూ వేంకటేశ్వరస్వామికి అంజలి ఘటించారు కులశేఖర్రావూ - తల్లిదండ్రులూ!

"ఫర్వాలేదు బావగారూ! ఒప్పేసుకోండి. ఈ లక్ష రూపాయల్తోనూ ఏదైనా చిన్న వ్యాపారం చేసుకోవచ్చు" అన్నాడు పెళ్లికూతురి తండ్రి.

ఇప్పుడు, కులశేఖర్రావు - అతనిలో సగం లక్షణ, మెడికల్ షాపు లక్షణంగా నడుపుకుంటున్నారు. ఉదయం పదింటికి షాపు తెరచి రాత్రి పదివరకూ ఫిఫ్టీ ఇతనూ, ఫిఫ్టీ ఆమె - షిఫ్టు డ్యూటీ చేసుకుంటున్నారు.

'గీతార్థసారమిచ్చి గీతలెన్నో మార్చేనే!' అనే పాట దూరంగా మైక్‌లోంచి వినిపిస్తోంది.



ఆంధ్రభూమి మాసపత్రిక అక్టోబరు 1999